క్లుప్తంగా

రేవా జిల్లా కార్యవర్గం

సిరిసిల్లఅర్బన్: రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్(రేవా) జిల్లా నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. రేవా జిల్లా నూతన అధ్యక్షుడిగా మల్లారపు పురుషోత్తం, ప్రధాన కార్యదర్శిగా ద్యావనపెల్లి పరమేశ్, కోశాధికారిగా పిల్లి ధర్మయ్య, ఉపాధ్యక్షులుగా టి.అంజయ్య, జనపాల శంకరయ్య, వనజా ప్రభాకర్, కార్యదర్శులుగా బి.తిరుపతి, మద్దికుంట లక్ష్మణ్, కుబేరస్వామి, లార్డు మేరీలను ఎన్నుకున్నారు.

యాదవ సంఘం అధ్యక్షుడిగా కుమార్‌యాదవ్



ఎల్లారెడ్డిపేట: రాచర్లబొప్పాపూర్ గ్రామంలో యాదవ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా లంబ కుమార్ యాదవ్, ఉపాధ్యక్షుడిగా బుర్రవేణి ప్రవీణ్‌యాదవ్, కోశాధికారిగా బుర్రవేణి మధుయాదవ్ తోపాటు 10 మందిని కార్యవర్గం సభ్యులను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గం సభ్యులను సంఘ సభ్యులు సన్మానించారు.

ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ కార్యవర్గం



బోయినపల్లి: తడగొండ గ్రామ బీసీకాలనీ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎర్ర గిరిధర్, ఉపాధ్యక్షుడిగా ఎస్‌కే గౌషాత్, కార్యదర్శిగా బొమ్మన ప్రదీప్, కోశాధికారిగా గరిగంటి వెంకటేశ్, గౌరవ అధ్యక్షుడిగా దూస వెంకటేశ్, ముఖ్య సలహాదారుగా దూస సంజీవ్, సభ్యులుగా బత్తిని రాజు, ఎస్‌కే షాదుల్, పిట్టల అఖిల్, ఎర్ర చరణ్, ఊకంటి సతీశ్ ఎన్నికయ్యారు.

దుర్గామాత సేవాసమితి..



బోయినపల్లి: మాల్కాపూర్ గ్రామ శ్రీదుర్గామాత సేవాసమితి నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బొంగోని ప్రసాద్, ఉపాధ్యక్షుడిగా చాంద్, కోశాధికారిగా గుంటుకు బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా జాగిరి వేణు, కార్యదర్శిగా ఏడపల్లి ధర్మేంద్ర ఎన్నికయ్యారు.

సారంపల్లి గౌడ సంఘం..



తంగళ్లపల్లి: సారంపల్లి గ్రామ గీత కార్మికుల సంక్షేమ సంఘం(గౌడ) నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుగ్గిళ్ల అంజనేయులుగౌడ్, ఉపాధ్యక్షుడిగా బాలుసాని దేవరాజు, డైరెక్టర్లుగా గుగ్గిళ్ల భూమయ్య, పలకుర్తి రాములు, కోల చిన్న ఎల్లయ్య, గుగ్గిళ్ల శ్రీనివాస్, శేఖర్, కోల భాస్కర్, గడ్డమీది చంద్రయ్య ఏకగ్రీవమయ్యారు. కోల గంగారాం, నాగరాజు, గుగ్గిళ్ల రాములు, శ్రీనివాస్, రాజయ్య, సాయిరాం, భరత్, అభిషేక్, రోహిత్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

గౌడ సంఘం అధ్యక్షుడిగా రాజశేఖర్‌గౌడ్



నియామక పత్రం అందిస్తున్న గోవర్ధన్

ఇల్లంతకుంట: గౌడ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడిగా వల్లంపట్ల గ్రామానికి చెందిన గజ్జల రాజశేఖర్‌గౌడ్‌ను నియమించారు. జిల్లా కేంద్రంలో ఆదివారం జిల్లా గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చిదుగు గోవర్ధన్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి బుర్ర నారాయణగౌడ్ నియామక పత్రం అందజేశారు. తీగల మల్లికార్జున్‌గౌడ్, పులి లక్ష్మీపతి, ఎం.తిరుపతిగౌడ్, కొత్త సంతోష్‌గౌడ్ పాల్గొన్నారు.

ముదిరాజ్ సంఘం..



ఇల్లంతకుంట: ముస్కాన్‌పేట గ్రామ ముదిరాజ్ సంఘ సభ్యులు ఆదివారం గ్రామ పెద్దమ్మ దేవాలయం వద్ద సమావేశమై తమ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తునికి ఆనందం, ఉపాధ్యక్షుడిగా బొమ్మర వేణి రాజు, ప్రధాన కార్యదర్శిగా గూడెల్లి హరీశ్, కోశాధికారిగా తునికి తిరుపతి, సంయుక్త కార్యదర్శిగా బొమ్మరవేణి నరేందర్, సభ్యులుగా తునికి కిషన్, తునికి కనకయ్య, కూనవేణి శ్రీనివాస్, తునికి సత్యనారాయణ ఎన్నికయ్యారు.

కూలిన ఇల్లు.. తప్పిన ప్రమాదం



కూలిన ఇల్లు



పక్క ఇంట్లో కూలిన శిథిలాలు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని నారాయణపూర్‌లో ఆదివారం శిథిలావస్థకు చేరిన ఇల్లు కూలిపోయింది. గత కొన్నాళ్లుగా ఆ ఇంట్లో ఎవరూ లేకపోవడంతో శిథిలావస్థకు చేరింది. అంతేకాకుండా పాములు, విషపురుగులకు నిలయంగా మారింది. దీంతో స్థానికులు గత కొన్నాళ్లుగా ఈ పాత ఇంటిని తొలగించాలని గ్రామ, మండల స్థాయి అధికారులకు వినతిపత్రాలు అందించారు. ఆ ఇంటి యజమాని స్థానికంగా లేకపోవడంతో పట్టించుకునే వారు కరువయ్యారు. ఇటీవల వరుసగా కురుస్తున్న వర్షాలకు తడిసిన గోడలు ఆదివారం హఠాత్తుగా కూలి.. పక్క ఇంటిపైన పడ్డాయి. ఆ సమయంలో ఆ ఇంట్లోని వారు బయట ఉండడంతో ప్రాణాపాయం తప్పింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి సగం కూలిని పాత ఇంటిని పూర్తిగా తొలగించాలని సమీపంలోని వారు కోరుతున్నారు.

చర్యలు తీసుకుంటాం



మండలంలో శిథిలావస్థకు చేరిన ఇళ్లను గుర్తించి తొలగిస్తాం. అలాగే నారాయణపూర్‌లో సగం కూలిన ఇంటిని పూర్తిగా తొలగింపజేస్తాం. ఇంకా మండలంలో శిథిలావస్థకు చేరిన పాత ఇల్లు ఉంటే గుర్తించి తొలగించుకునేలా నోటీసులు జారీ చేస్తాం. – సుజాత, తహసీల్దార్, ఎల్లారెడ్డిపేట

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో యోగా.. మెడిటేషన్



వేములవాడ: యోగా, మెడిటేషన్‌తో మానసిక ప్రశాంతత లభిస్తుందని శ్రీరామ్ చంద్ర హార్ట్‌ఫుల్‌నెస్ మిషన్ సంచాలకులు కోడం సతీశ్ అన్నారు. వేములవాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పార్థసారథి హాస్పిటల్‌లో మెంటల్ హెల్త్ అండ్ వెల్ బీయింగ్ అవేర్నెస్ కార్యక్రమం ఆదివారం జరిగింది. సమాజంలో స్ట్రెస్‌ను అధిగమించడానికి చేపట్టాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. మాతృశ్రీ ఆసుపత్రిలో మెడికోవర్ వైద్యులు ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ చీకోటి సంతోష్‌కుమార్, సెక్రటరీ బచ్చు వంశీకృష్ణ, డాక్టర్ రాజేందర్, అడ్వకేట్ పురుషోత్తం, కొమ్మ నటరాజ్, రూరల్ అధ్యక్షుడు కొలిపాక నర్సయ్య, సెక్రటరీ శ్రీనివాస్, వైద్యులు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ పద్మలత, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్‌ఎస్‌ఎస్ ఉత్సవాలు



కార్యకర్తలతో జక్కుల సత్యనారాయణ మూర్తి

వేములవాడ: ఆర్‌ఎస్‌ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాల్లో భాగంగా ఆర్‌ఎస్‌ఎస్ వేములవాడ ఖండ ఆధ్వర్యంలో పట్టణ పుర వీధుల గుండా కార్యకర్తల పథసంచలన్ ఆదివారం జరిగింది. అనంతరం పద్మశాలీ సంఘ భవనంలో జరిగిన కార్యక్రమంలో ప్రధాన వక్తగా కరీంనగర్ మండల ఏక్ ప్రభారి జక్కుల సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ.. 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలు, విభిన్న రంగాల్లో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాల్లో పని చేస్తోందన్నారు. వేములవాడ పట్టణ, పరిసర గ్రామాల స్వయం సేవకులు, వివిధ సంఘ క్షేత్రాల కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: భారతదేశం విశ్వ గురు స్థానాన్ని చేరుకోవాలని కరీంనగర్ విభాగ్ సంపర్క ప్రముఖ ఎన్నమనేని అశోక్‌రావు అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఆర్యవైశ్య భవన్లో రాష్ట్రీయ స్వయం సేవక్ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయదశమి ఉత్సవంలో పాల్గొని మాట్లాడారు. ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు మండల కేంద్రంలో వివేకానంద చౌరస్తా నుంచి ర్యాలీ నిర్వహించారు.

పెద్దలకు ఉచిత దర్శనం కల్పించాలి



ఈవోకు వినతిపత్రం ఇస్తున్న సీనియర్ సిటిజన్స్

సిరిసిల్లటౌన్: శ్రీశాల శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవ, రథోత్సవంలో సీనియర్ సిటిజన్లకు ఉచిత దర్శనం కల్పించాలని వారు కోరారు. ఆదివారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ జిల్లా శాఖ అధ్యక్షుడు చేపూరి బుచ్చయ్య, రాష్ట్ర కార్యదర్శి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జనపాల శంకరయ్య ఆధ్వర్యంలో ఆలయ ఈవో మారుతిరావును కలిసి వినతిపత్రాన్ని అందజేసి మాట్లాడారు. అసోసియేషన్ కోశాధికారి దొంత దేవదాసు, కార్యదర్శి గోరీశెట్టి ఆనందం తదితరులు పాల్గొన్నారు.



ఎల్లారెడ్డిపేటలో నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కాకాకు నివాళి

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాకా వెంకటస్వామి జయంతిని ఆదివారం నిర్వహించారు. కాకా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, జిల్లా కార్యదర్శి పందిర్ల లింగంగౌడ్, నాయకులు బాబు, రాంరెడ్డి, శ్రీనివాస్, ఎడ్ల రాజుకుమార్, బండారి బాల్‌రెడ్డి, నంది కిషన్, రఫీక్, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: కాకా పేదల పెన్నిధిగా ఎన్నో సేవలు అందించాడని మాలల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం అన్నారు. గంభీరావుపేటలో పంచశీల విజ్ఞాన కేంద్రంలో వెంకటస్వామి జయంతి నిర్వహించారు. వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. బిట్ల శివ, శ్రీనివాస్, బాలయ్య, అభిలాష్, సుదర్శన్, వికాస్, రాజు, రమేశ్, రామచంద్రం, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

చందుర్తి: తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమ వీరుడు, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, సింగరేణి బాంధవుడు, కార్మిక పక్షపాతి మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి జయంతిని మండల కేంద్రంలోని మాల మహానాడు సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు నీరటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి బత్తుల కమలాకర్, మండల కన్వీనర్ అశీనిపర్తి యేసు కుమార్, కార్యదర్శి బండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన నాయకులు

ఎల్లారెడ్డిపేట: హైదరాబాద్‌లోని మంత్రుల నివాసంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును ఆదివారం ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా పార్టీ టికెట్లు గెలిచేవారికే ఇవ్వాలని కోరారు. మండలంలోని పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకుపోయారు. సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. కలిసిన వారిలో సీనియర్ నాయకులు బుచ్చిలింగ్ సంతోష్‌గౌడ్, దుంపెట జనార్దన్, పిట్టల భూమేశ్, రాములున్నారు.

గౌడ సంఘం జిల్లా మీడియా ఇన్‌చార్జిగా శ్రీనివాస్‌గౌడ్



తంగళ్లపల్లి: మండల కేంద్రానికి చెందిన సుద్దాల శ్రీనివాస్‌గౌడ్ ఆదివారం గౌడ సంక్షేమ సంఘం జిల్లా మీడియా ఇన్‌చార్జిగా నియామకమయ్యారు. జిల్లా అధ్యక్షుడు చిదుగు గోవర్ధన్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర నారాయణగౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు.

ఆలయ కమిటీ అధ్యక్షుడిగా బాబు

చందుర్తి: మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఆలయ కమిటీ అధ్యక్షుడిగా మోతే బాబును ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా బాశెట్టి మొగిలయ్య, ఉపాధ్యక్షుడిగా నాగుల శంకర్, ప్రధాన కార్యదర్శిగా పిట్టల బాబు, కార్యదర్శిగా మార్త రాజు, కోశాధికారిగా ఆవిరనేని సతీశ్‌రావు, సలహాదారులుగా పోతురాజు రవి, కత్తి తిరుపతి, 8 మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మాజీ అధ్యక్షుడు బాశెట్టి భాస్కర్ తెలిపారు.

నేడు కాంగ్రెస్ మండలస్థాయి సమావేశం

తంగళ్లపల్లి: మండల కేంద్రంలోని ఫ్రెండ్స్ క్లబ్‌లో సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

దుర్గామాత శోభాయాత్ర



ముస్తాబాద్: ముస్తాబాద్‌లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ముగియగా.. ఆదివారం శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. ఆటపాటలతో పుర వీధుల గుండా శోభాయాత్ర సాగింది. పెద్ద చెరువులో నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై గణేశ్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంలోని దుర్గామాత ఆలయంలో ఆదివారం ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో పాడి పశువులు, పంటలను కాపాడాలని కోరారు. అందరూ సుఖసంతోషాలతో ఉండేలా చూడాలని పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు నంది కిషన్, దుంపెన రమేశ్, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం



వేములవాడఅర్బన్: నాంపల్లిలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. వార్డు ప్రజలకు ఉచిత రక్త, గుండె వైద్య పరీక్షలు చేశారు. వైద్యులు, గౌడ సంఘం అధ్యక్షుడు చిలివేరి సత్తయ్య, శ్రీనివాస్, బాబు, పర్శరాములు, శ్రీనివాస్ తదితరులున్నారు.

చెక్కులు అందజేత



చెక్కులు అందిస్తున్న నాయకులు

ముస్తాబాద్: గంభీరావుపేట మండలం నర్మాలలో పలువురు బాధిత కుటుంబాలకు బీఆర్‌ఎస్ నాయకులు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఆదివారం పంపిణీ చేశారు. ఆకునూరి రాజేందర్, ఎడబోయిన రాజు, ధ్యానబోయిన రాజేందర్, రత్నాకర్, కిశోర్, రమేశ్, రాజు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



స్పందనను సన్మానిస్తున్న గ్రామస్తులు

వీర్నపల్లి: గర్జనపల్లి గ్రామానికి చెందిన నలిమేటి స్పందన ఇటీవల వైద్య కళాశాలలో సీటు సాధించింది. ఆదివారం ఎస్పీ(సీఐడీ, నార్కోటిక్స్) భూక్య రాంరెడ్డి, గ్రామస్తులు సన్మానించారు. మారుమూల ప్రాంతం నుంచి సీటు సాధించడం గ్రామానికి గర్వకారణమన్నారు. తల్లిదండ్రులు నాగరాజు, సుజాతకు కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సై లక్ష్మణ్, స్థానిక అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు న్యాయవాది గజ్జెల ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి దావ పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంలో ఆదివారం జిల్లా జై గౌడ అధ్యక్షుడిగా ఎన్నికైన పందిర్ల లింగంగౌడ్, మండల అధ్యక్షుడు గంట దేవాగౌడ్, జిల్లా గౌడ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన చెట్కూరి బాలాగౌడ్, జిల్లా అధికార ప్రతినిధి పొన్నం బాలకిసన్‌గౌడ్‌ను జిల్లా అధ్యక్షుడు చిదుగు గోవర్ధన్‌గౌడ్ సన్మానించారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

వేములవాడఅర్బన్: వేములవాడ మున్సిపల్ పరిధి నాంపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని 11 కేవీ విద్యుత్ మరమ్మతు సందర్భంగా సంకెపల్లి, గొల్లపల్లెలో సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ అంతరాయముంటుందని ఏఈ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ముస్తాబాద్: గంభీరావుపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1999–2000 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. 25 ఏళ్లకు కలుసుకున్న పూర్వ విద్యార్థులు తమ ఉపాధ్యాయులను సన్మానించారు. జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. 2004–05 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థుల సమావేశం కూడా నిర్వహించారు. అప్పటి ఉపాధ్యాయులను సన్మానించారు. ఆడి పాడారు. కలిసి భోజనాలు చేశారు.



వేములవాడరూరల్: ఒక డివిజన్ రెవెన్యూ మేజిస్ట్రేట్ కార్యాలయానికి ఉండాల్సిన బోర్డు లేకపోవడంతో ప్రజలు ఈ భవనాన్ని చూసి ఏ కార్యాలయమోనని ప్రశ్నిస్తున్నారు. కార్యాలయం మొదటగా గేటు ముందు తాత్కాలికంగా ఏర్పాటు చేసిన బోర్డు శిథిలావస్థకు చేరింది. అయినప్పటికీ సంబంధిత సిబ్బంది కార్యాలయానికి బోర్డును మాత్రం ఇప్పటివరకు ఏర్పాటు చేయలేదు. ఇది ఎక్కడో కాదు.. వేములవాడ పట్టణంలోని రెవెన్యూ డివిజన్ మేజిస్ట్రేట్ కార్యాలయం. గేటు ముందున్న బోర్డు తప్ప కార్యాలయానికి మాత్రం ఇప్పటివరకు ఎలాంటి బోర్డు ఏర్పాటు చేయలేదు. ప్రతిరోజు వివిధ పనులపై వచ్చే ప్రజలు కార్యాలయం ఎక్కడా అని వెతుకుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత సిబ్బంది వెంటనే ఆర్డీవో కార్యాలయానికి నూతన బోర్డును ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి



మాట్లాడుతున్న విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరేయాలని, ఇందుకు పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. పట్టణంలో ఎస్‌ఆర్‌ఆర్ గ్రాండ్‌లో వేములవాడ అర్బన్, రూరల్ మండలాల స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం ఆదివారం నిర్వహించారు. కార్యకర్తలకు ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, పలు సూచనలను దిశానిర్దేశం చేశారు.

కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం

బోయినపల్లి: మండలంలోని అన్ని ఎంపీటీసీ స్థానాలతోపాటు జెడ్పీటీసీ స్థానం కైవసం చేసుకొని కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని డీసీఎమ్మెస్ మాజీ చైర్మన్ ముదుగంటి సురేందర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి తదితరులు అన్నారు. మండలంలోని ఎంపీటీసీ స్థానాలకు పోటీలో ఉండే ఆశావహుల నుంచి ఆదివారం దరఖాస్తులు స్వీకరించారు.

ప్రజాసేవ చేసేందుకు అవకాశమివ్వండి

తంగళ్లపల్లి: స్థానిక ఎన్నికల్లో గ్రామానికి సేవ చేసేందుకు అవకాశం కల్పించాలని కాంగ్రెస్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ గడ్డం మధుకర్(చోటు) గ్రామస్తులను కోరారు. ఆదివారం ఇందిరమ్మ కాలనీ గ్రామం, కేసీఆర్‌నగర్‌లో పర్యటించి సమస్యలడిగి తెలుసుకున్నారు.

బీజేపీ అభ్యర్థులను గెలిపించుకోవాలి

వేములవాడఅర్బన్: చీర్లవంచ గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను ఎంపీటీసీ, సర్పంచ్‌గా గెలిపించుకోవాలన్నారు.

కలిసికట్టుగా పని చేయాలి

ఇల్లంతకుంట: టికెట్ ఎవరికి వచ్చినా కార్యకర్తలందరూ సమష్టిగా కృషి చేసి అభ్యర్థుల విజయానికి పాటుపడాలని బీజేపీ రాష్ట్ర ఓబీసీ కార్యవర్గ సభ్యుడు అడిచర్ల రాజు అన్నారు. మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఆదివారం స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు.

అభ్యర్థి ఖరారుపై సమావేశం

వేములవాడరూరల్: సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ రిజర్వేషన్లను ప్రకటించడంతో గ్రామాల్లో పోటీ చేసే అభ్యర్థుల్లో గందరగోళం నెలకొంది. కొన్ని నెలలుగా పోటీకి ఆసక్తి చూపిన కొంతమంది నాయకుల రిజర్వేషన్లతో అయోమయంలో పడ్డారు. ఎంపీటీసీ, సర్పంచ్, జెడ్పీటీసీ ఎన్నికలకు పోటీలో ఉంటామని గ్రామాల్లో ప్రచారం నిర్వహించుకొని ఎంతో కొంత ఖర్చు పెట్టుకున్న కొంతమంది నాయకుల భవిష్యత్ తలకిందులైంది. ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్లతో అభ్యర్థులను ఎవరిని పోటీలో ఉంచుదామని గ్రామాల్లో చర్చించుకుంటున్నారు. ఆదివారం వట్టెంల గ్రామంలో మాజీ ఎంపీపీ రంగు వెంకటేశంగౌడ్ గ్రామంలోని ముఖ్యులతో సమావేశం నిర్వహించారు. సర్పంచ్ రిజర్వ్ బీసీ జనరల్ కావడంతో అభ్యర్థుల అభిప్రాయాలడిగి తెలుసుకున్నారు.

టికెట్లు కేటాయించాలి

ఇల్లంతకుంట: రాజకీయ పార్టీల్లో కొనసాగుతున్న మాదిగ కార్యకర్తలకు జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల్లో పోటీ చేసేందుకు ఆయా పార్టీలు టికెట్లు కేటాయించాలని మండల మాదిగల ఐక్యవేదిక కన్వీనర్ సావనపల్లి రాకేశ్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం మాదిగల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మాదిగల ఆత్మీయ సమావేశం నిర్వహించారు.

యువత క్రీడల్లో రాణించాలి



కిట్ అందజేస్తున్న ఎస్పీ రాంరెడ్డి, ఎస్సై లక్ష్మణ్

వీర్నపల్లి: యువత క్రీడల్లో రాణించాలని ఎస్పీ భూక్య రాంరెడ్డి కోరారు. మండలంలోని గర్జనపల్లిలోని రైజింగ్ స్టార్ యూత్‌కు వాలీబాల్ కిట్లను అందించారు. రాంరెడ్డి మాట్లాడుతూ.. యువత చెడు వ్యసనాలు వీడి విద్య వైపు వెళ్లాలని సూచించారు. సమయాన్ని వృథా చేయకుండా పోటీపరీక్షలకు సిద్ధం కావాలన్నారు. ఎస్సై వేముల లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ గ్రామాధ్యక్షుడు బుచ్చగారి రాకేశ్ గౌడ్, ధూమనాయక్ ట్రస్ట్ చైర్‌పర్సన్ విజయ, బీఎస్పీ మండలాధ్యక్షుడు గజ్జెల ప్రశాంత్, అంబేడ్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షుడు గజ్జెల రెడ్డి, ప్రధాన కార్యదర్శి దావ పోచయ్య, మానువాడ భూమయ్య, మల్యాల నరేశ్‌కుమార్, సంకటి అజయ్‌కుమార్, మానువాడ ప్రశాంత్, డాక్టర్ మహిపాల్, ఏఎంసీ డైరెక్టర్ సంతోష్‌నాయక్ పాల్గొన్నారు.

నిర్వాసితులు కదిలి రావాలి



మాట్లాడుతున్న బాలరాజు

సిరిసిల్ల అర్బన్: మధ్య మానేరు ప్రాజెక్టులో ముంపునకు గురైన చీర్లవంచ, ఇతర గ్రామాల నిర్వాసితులు సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను కలిసేందుకు తరలిరావాలని చల్ల బాలరాజు కోరారు. ఆదివారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ముంపు గ్రామాల నిర్వాసితులకు రావాల్సిన నష్ట పరిహారం ఇవ్వడంలో జాప్యం జరుగుతున్న విషయం గురించి వివరించేందుకు కలెక్టర్‌ను కలువనున్నట్లు తెలిపారు. సోమవారం సిరిసిల్లకు మంత్రి సీతక్క వస్తున్నారని, ఆమెకు నిర్వాసితుల బాధలు తెలిపేందుకు నిర్వాసితులందరూ రావాలని కోరారు. నిర్వాసితులు చల్ల సోమయ్య, తూర్పాటి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.